# ఉత్సాహపూరిత వాతావరణంలో అదిలాబాద్ జిల్లా మహాసభలు

NFTE అదిలాబాద్ జిల్లా మహాసభలు తేది: **<u>24-07-2011</u>** న, ఉత్సాహ పూరిత వాతావరణంలో కామ్రేడ్ అబ్దుల్ గఫార్, T.S (O) గారి అధ్యక్షతన జరిగినవి. **150** మంది కార్యకర్తలు, ప్రతినిధులు హాజరైనారు. సమావేశానికి ముందుగా, జాతీయజెండాను, జిల్లా అధ్యక్షులు కా॥ అబ్దుల్ గఫార్, మరియు NFTE జెండాను సీనియర్ కామ్రేడ్ వి. కృష్ణారెడ్డి గారు ఆవిష్కరించారు. మహాసభలో A.I.T.U.C జిల్లా కార్యదర్శి, కా॥ యస్. విలాస్, సేవా B.S.N.L జిల్లా కార్యదర్శి, కా॥ ఎన్. కోటేశ్వర రావు గారు, పోస్టల్ నాయకులు కా॥ ఎ. భగవాన్‌దాస్ గారు, APRTC రీజనల్ కార్యదర్శి కా॥ ఎమ్. వెంకటేశ్వర్లు గారు, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కా॥ యస్.కె. మహబూబ్, సీనియర్ కా॥ వెంకటేశ్, TTA హైదరాబాదు, పాల్గొన్నారు. సర్కిల్ యూనియన్ నుండి, సర్కిల్ కార్యదర్శి కా॥ కె. అంజయ్య, మరియు సహాయ కార్యదర్శి కా॥ ఎస్. నారాయణ మూర్తి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహాసభ, నూతన కార్యవర్గ సభ్యులను అధ్యక్షులుగా, కా॥ అబ్దుల్ గఫార్, జిల్లా కార్యదర్శిగా, కా॥ సి. విలాస్, TM ADB మరియు కోశాధికారిగా కా॥ ఎం. కృష్ణస్వామి, TM, ADB గార్లను, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.